సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి

## సీసీ కెమెరాలతో నిఘా పటిష్టం

● ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి

కోదాడటౌన్, జనవరి 21 : సీసీ కెమెరాల ఏర్పాటుతో నిఘా పటిష్టం అవుతుందని, నేరస్తులను పసిగట్టడం సులభమవుతుందని ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సయ్యద్‌బాబా రూ.2లక్షల సొంత ఖర్చుతో ఏర్పాటు చేసిన 30 సీసీ కెమెరాలను ఆదివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వార్డు ప్రజలకు భద్రత కల్పించిన బాబాను అభినందించారు. కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్. లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు ఎర్నేని బాబు, కౌన్సిలర్లు మదార్‌సాహెబ్, పెండెం వెంకటేశ్వర్లు, స్వామి నాయక్, కందుల కోటేశ్వర్‌రావు, నాగేశ్వర్‌రావు, పుల్లారావు, యాదగిరి, వేలాద్రి, ఆదిత్య పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మండలాభివృద్ధికి కృషి

● జడ్పీటీసీ రాపోలు నర్సయ్య

సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ నర్సయ్య

నేరేడుచర్ల, జనవరి 21 : మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి సహకారంతో నేరేడుచర్ల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జడ్పీటీసీ రాపోలు నర్సయ్య అన్నారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో రూ.14 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాగంటి మాధవీసైదులు, కాంట్రాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కొత్తగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ కమిటీ సభ్యులు

## ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

మునగాల, జనవరి 21 : ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ మండల కమిటీని ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెస్పీ మండలాధ్యక్షుడిగా ఎల్. శ్రీను, అధికార ప్రతినిధిగా నెమ్మాది రవితేజ, ఉపాధ్యక్షుడిగా చిర్ర నరేశ్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడిగా గుడిపాటి కనకయ్యమాదిగ, అధికార ప్రతినిధిగా జిల్లేపల్లి లింగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎల్. నాగరాజు, ఉపాధ్యక్షులుగా గద్దల అశోక్, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, కత్తి శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా సురేపల్లి గోపి, పందిరి వెంకటేశ్, కార్యదర్శులుగా రామపంగు లింగయ్య, ఎల్. వీరబాబు, మెరగ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శిగా గంట అశోక్, కోశాధికారిగా నెమ్మాది రామారావు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజుమాదిగ, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేశ్, కొత్తపల్లి అంజయ్య, మౌలానా, మాతంగి నారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు పుడమిరత్న విశిష్ట పురస్కారం

పురస్కారాన్ని అందుకుంటున్న శ్రీనివాస్

మఠంపల్లి, జనవరి 21 : మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన కవి, గాయకుడు కర్ల శ్రీనివాస్‌కు పుడమిరత్న విశిష్ట పురస్కారం లభించింది. ఆదివారం నల్లగొండలోని విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ భవనంలో జరిగిన వేడకల్లో ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ చైర్మన్ నందమూరి లక్ష్మీపార్వతి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. తమ రచనల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించినందుకు తనకు అవార్డు లభించినట్లు కర్ల శ్రీనివాస్ విలేకరులకు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
★I, AREY NIRANJAN REDDY S/o. BUCHI REDDY, R/o. H.No. 1-1-439/1, Nehru Nagar, Suryapet-508213, TS, changed my name as ARE NIRANJAN REDDY
NT-319669

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-AI

EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-AII

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ధనసరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | రామన్నపేట: 9182777638

# స్థానిక సంస్థల బలోపేతానికి కృషి

● భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ఎర్రకుంట తండాలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

చింతలపాలెం/మేళ్లచెర్వు, జనవరి 21 : స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని భారీ నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రేబల్లె గ్రామంలో రూ.16 లక్షల ఆర్‌అడ్‌బీ నిధులతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎర్రకుంట తండాలో; మేళ్లచెర్వు మండలం వేపలమాదారం గ్రామంలో రూ. 20 లక్షల ఉపాధి నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ఉమ్మడి మండంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ పద్మా సైదేశ్వరరావు, జడ్పీటీసీ పద్మా గోవిందరెడ్డి, సర్పంచులు నర్సింహమూర్తి, బుజ్జి హుస్సేన్, సునీతాబాల రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

### మంత్రి ఉత్తమ్‌ను కలిసిన జిల్లా కలెక్టర్ వెంకట్రావ్

హుజూర్‌నగర్ : రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆదివారం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మర్యాద పూర్వకంగా కలిశారు. హుజూర్‌నగర్ లోని మంత్రి నివాసంలో కలిసి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కొంత సేపు చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలని మంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు.

### సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ సిబ్బంది వినతి

మఠంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు నీలా బాయ్, సీఐటీయూ నాయకుడు సయ్యద్ రన్‌మియా ఆదివారం మంత్రి ఉత్తమ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ప్రతి గ్రామ పంచాయతీల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించాలని, ప్రతి నెలా 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో అంగన్‌వాడీ సిబ్బంది సంతోషికుమారి, లింగమ్మ, బి.కుమారి, నాగమణి, డి. చిన్ని, బి. పార్వతి, ఎం.నాగలక్ష్మి, పద్మ, రత్నకుమారి, కవిత, జ్యోతి ఉన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి

మద్దిరాల, జనవరి 21 : విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన అల్లి రవి(20) మండల కేంద్రంలోని బైక్ మెకానిక్ షాపులో పనిచేస్తున్నాడు. ఆదివారం బైక్‌కు వాటర్ వాష్ చేస్తుండగా వాటర్ గన్‌కు విద్యుత్ ప్రసారం కావడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన తోటిపని వారు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం సూర్యాపేటకు తరలిస్తుండగా మృతి చెందాడు. విద్యుత్ అధికారులు సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు చేస్తుండడంతో ఒక్కసారిగా అధిక ఓల్టేజీ రావడంతో అల్లి రవి విద్యుదాఘాతానికి గురైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## నేడు హనుమాన్ చాలీసా పారాయణం

నేరేడుచర్ల, జనవరి 21 : అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని పట్టణంలో కొత్తగా నిర్మిస్తున్న కోదండ రామాలయ ఆవరణలో సోమవారం ఉదయం 9 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల ఆశీర్వాదాలు పొందాలని కోరారు. అయోధ్యలో జరిగే కార్యక్రమాలను చూసేందుకు వీలుగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు.

## సాగర్ ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి

● సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్

గరిడేపల్లి, జనవరి 21 : సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకూబ్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎడమ కాల్వ ఆయకట్టు రైతులు తమ కున్న నీటి వనరుల ఆధారంగా వరి సాగు చేశారని, ప్రస్తుతం భూగర్భ జలాలు తగ్గడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని కోరారు.

### క్రికెట్ కిట్ల పంపిణీ

నార్కట్‌పల్లి జనవరి 21: మండలంలోని ఏపీ లింగోటంలో యువత ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను కాంగ్రెస్ నాయకుడు చల్లా తేజ ఆదివారం ప్రారంభించారు. అనంతరం క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. అలాగే అనారోగ్యంతో బాధప డుతున్న దాసరి వెంకన్నను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

### ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

గుర్రంపోడ్, జనవరి 21 :మండలంలోని కోప్పోలు గ్రామ సీతారామచంద్ర ఆలయ పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన కజ్జం సుధాకర్–జ్యోతి,కజ్జం శివశంకర్–సౌమ్య, కజ్జం దినేశ్–నిత్య దంపతులు రూ. 1,01,116 విరాళం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుగుడు జ్యోతీలింగా రెడ్డి,రైతుబంధు సమితి మండల కన్వీనర్ బల్గూరి నగేశ్ గౌడ్, ఐతగోని వెంకటేశం, తేలుకుంట్ల రవి కుమార్, పందుల రవి, నెహ్రూ పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న దాతలు

## జిల్లాలో ఓటరు జాబితా సవరణ పూర్తి

● జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

రాయినిగూడెంలో పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేట రూరల్, జనవరి 21 : భారత ఎన్నికల సంఘం సూచనల మేరకు రెండు రోజుల పాటు జిల్లాలో ఓటరు జాబితా సవరణ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని రాయిన్‌గూడెం గ్రామంలో పోలింగ్ బూత్ 28ను తనిఖీ చేశారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలో ఫామ్ 6 దరఖాస్తులు 315, ఫామ్– 7 దరఖాస్తులు 774, ఫామ్–8 దరఖాస్తులు 487 వచ్చినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల స్పెషల్ సమ్మరి క్యాంపెయిన్‌లో పోల్గొన్న తాసీల్దార్లు, బీఎల్‌ఓలు, ఎన్నికల సిబ్బందిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.

## 23న నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయం

● బీఆర్ఎస్ కౌన్సిలర్లకు విప్ జారీ

నేరేడుచర్ల, జనవరి 21 : నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై కౌన్సిలర్లు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానంపై ఈ నెల 23న ఓటింగ్ జరుగనున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీల్లో సైతం ఆధిపత్యాన్ని చాటుకునేందుకు పావులు కదుపుతున్నది. కొంత కాలంగా నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబుకు కౌన్సిలర్లకు మధ్య అంతర్గత విభేదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొంత మంది కౌన్సిలర్లు చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ డిసెంబర్‌లో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. దాంతో ఈ నెల 23న మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం తీర్మానానికి ఓటింగ్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆర్డీఓను ఆదేశించారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం నేరేడుచర్లను మున్సిపాలిటీగా ఏర్పాటు చేసిన తర్వాత 2020 జనవరిలో మున్సిపాలిటీ ఎన్నికలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ 7, కాంగ్రెస్ పార్టీ 7, సీపీఎం ఒక వార్డులో గెలుపొందింది. సీపీఎం కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వగా.. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ తాళ్లూరి సాయి బీఆర్ఎస్‌లో చేరారు. దీనికి తోడు ఎక్స్ అఫీషియో ఓట్లతో మున్సిపల్ చైర్మన్‌గా చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్‌గా చల్లా శ్రీలతారెడ్డి ఎన్నికయ్యారు.

### మారిన బలాబలాలు

ప్రస్తుతం నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన అలక సరిత, కుంకుసులోచన, బాషా, షహనాజ్ కాంగ్రెస్‌లో చేరారు. దీనికి తోడు మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి తమ కౌన్సిల్, వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసి బీజేపీ పార్టీలో చేరి హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. మొత్తం 14 మంది కౌన్సిలర్లలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొంత మంది కౌన్సిలర్లు చైర్మన్‌పై అసంతృప్తిగా ఉండడం వల్ల అవిశ్వాస తీర్మానానికి తెరలేచింది.

### 23న ప్రత్యేక సమావేశం

మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుపై అవిశ్వాసం పెట్టాలని కౌన్సిలర్లు కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడంతో 23న మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కలెక్టర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డిని ఆదేశించారు. దాంతో మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించనున్నారు. దాంతో పాటు వైస్ చైర్మన్ ఎన్నిక కూడా అదే రోజు నిర్వహించాలని ఆర్డీఓ ఆదేశాలు జారీ చేశారు.

### బీఆర్ఎస్ కౌన్సిలర్లకు విప్ జారీ

బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచిన కౌన్సిలర్లకు పార్టీ నాయకత్వం విప్ జారీ చేసింది. హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి శానంపూడి సైదిరెడ్డి సంతకంతో విప్ పత్రాలు రిజిస్టర్ పోస్టులో కౌన్సిలర్లకు పంపించారు. కొందరు తీసుకోకపోవడంతో పార్టీ నాయకులు వారి ఇంటికి విప్ పత్రాన్ని అతికించినట్లు సమాచారం. అవిశ్వాసానికి మద్దతుగా ఓటు వేస్తే కౌన్సిల్ పదవి కోల్పోవాల్సి వస్తుందనే చర్చ కౌన్సిలర్లలో ప్రారంభమైంది.

తిరుమలగిరి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బొడ్రాయిబజార్ : గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తిరుమలగిరి, జనవరి 21 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996లో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సదర్భంగా వివిధ స్థాయిల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కలిసి తాము పాఠశాలలో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం తాము చేస్తున్న పనులతో పాటు తోటి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అప్పట్లో తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### 50 ఏండ్ల తర్వాత కలుసుకున్న విద్యార్థులు

బొడ్రాయిబజార్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1972–74 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం స్థానిక ఐఎంఏ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆర్గనైజింగ్ సెక్రటరీ గండూరి శంకర్ మాట్లాడుతూ సుమారు 50సంవత్సరాల తరువాత చదువుకున్న స్నేహితులను కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం మధురానుభూతిని ఇస్తున్నదని అన్నారు. అనంతరం నాడు చదువు చెప్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు గంగయ్య, సత్యనారాయణ రెడ్డి, నాగేందర్, మల్లారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, అనంతరాములు, శంకర్, గోవర్ధన్, సుదర్శన్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, శేషగిరిరావు, దీపక్‌రెడ్డి, రంగాచారి పాల్గొన్నారు.

## వృద్ధులకు బెడ్‌షీట్స్ పంపిణీ

వృద్ధులకు బెడ్‌షీట్స్ పంపిణీ చేస్తున్న మండలి సభ్యులు

మఠంపల్లి, జనవరి 21: మండల కేంద్రానికి చెందిన బోనగిరి జ్యోతి వర్ధంతి సందర్భంగా శ్రీజ్యోతి ప్రకాశ్ యువజన నాట్య కళామండలి ఆధ్వర్యంలో ఆదివారం సెయింట్ ఆన్స్ సిస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలో అన్నదానం, వృద్ధులకు బెడ్‌షీట్స్ పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతి తండ్రి ప్రకాశ్‌బాబు మాట్లాడుతూ మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సిస్టర్ రూబీ, మండలి ప్రధాన కార్యదర్శి భద్రంరాజు వెంకట రామారావు, కోశాధికారి బి. ఆనంద్‌బాబు, కార్యదర్శి బి.జోశ్ పాల్గొన్నారు.

## పేద క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

పేద క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ గౌరయ్య

బొడ్రాయిబజార్, జనవరి 21 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 2వ వార్డులో గల తెలుగు బాప్టిస్ట్ చర్చిలోని పేద క్రైస్తవులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన దుస్తులను ఆదివారం వార్డు కౌన్సిలర్ మామిడి గౌరయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ రెవరెండ్ దేవదాసు, సభ్యులు గట్టు సతీశ్, మామిడి శ్రీను, వెంపటి క్రాంతికుమార్, మామిడి చిన నాగయ్య పాల్గొన్నారు.

## బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా వర్షిత్‌రెడ్డి బాధ్యతలు

బాధ్యతలు స్వీకరిస్తున్న నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ రూరల్, జనవరి 21: బీజేపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా, జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పార్టీ కార్యాలయంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బాధ్యతలు అప్పజెప్పిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తానన్నారు. కార్యక్రమంలో బీజేపీ వివిధ విభాగాల శ్రేణులు ,కార్యకర్తలు ఆయనను సత్కారించి అభినందించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం కొత్త కార్యవర్గం

నాంపల్లి, జనవరి 21 : వ్యవసాయ కార్మిక సంఘం కొత్త కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బొల్గూరు నర్సింహ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా కోరె సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా బుషిపాక యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా నేరళ్ల సైదులు సహాయ కార్యదర్శిగా బుషిపాక ప్రశాంత్, కోశాధికారిగా పోశం నర్సింహ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యవర్గ సభ్యులు గిరి స్వామి, సైదమ్మ, కోరె అంజయ్య, వెంకటయ్య, నక్క ఈదయ్య పాల్గొన్నారు.

## గుండెపోటుతో గ్రంథాలయ అధికారి మృతి

పెద్దఅడిశర్లపల్లి, జనవరి 21 :పీఏపల్లి గ్రంథాలయ శాఖ అధికారి బొల్లిగోర్ల అంజయ్య ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. అంజయ్య స్థానిక గ్రంథాలయంలో కింద స్థాయి నుంచి పనిచేస్తూ వచ్చాడు. తెల్లవారుజామున తన నివాసంలో గుండెపోటుకు గురి కావడంతో దేవరకొండ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి పరామర్శించారు.

### ప్రభుత్వ సలహాదారుల నియామకంలో బీసీలకు మొండి చేయి : లింగంగౌడ్

మిర్యాలగూడ, జనవరి 21: రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు ప్రభుత్వ సలహాదారుల్లో ఒక్కరిని కూడా బీసీలను నియమించలేదని, మొండి చెయ్యి చూపిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో 55 శాతానికి పైగా ఉన్న బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని వివరించారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో సైతం ఒక్క బీసీకి కూడా అవకాశం కల్పించ లేదని, హైకోర్టు అడ్వకేట్ జనరల్, అసిస్టెంట్ జనరల్‌లో కూడా సామాజిక న్యాయం పాటించలేదని విమర్శించారు.

### మహిళ మెడలో గొలుసు చోరీ

తిప్పర్తి, జనవరి 21 : తిప్పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్ద సూరారం గ్రామ శివారులో ఆదివారం గుర్తు తెలియని వ్యక్తులు మహిళ మెడలో నుంచి గొలుసు ఎత్తుకెళ్లారుజ. ఎస్ఐ ధర్మ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద సూరారం గ్రామానికి చెందిన కొమ్మగోని సుశీల పొలం వద్ద నుంచి తిరిగి ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు నంబర్ ప్లేటు లేని బైక్‌పై వచ్చి మెడలో ఉన్న మూడు తులాల బంగారు గొలుసును లాక్కుని వెళ్లారు. సుశీల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

### ఏకాదశి మహా యజ్ఞం

కట్టంగూర్, జనవరి 21 : మండల కేంద్రంలోని లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో ఏకాదశి మహా యజ్ఞం ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ స్వామితో పాటు కనకదుర్గాదేవి, చక్రం, శివలింగాలకు పంచామృత అభిషేకాలు చేశారు. ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసాశర్మ, కౌలక్ రోహిత్ శర్మ ఆధ్వర్యంలో యాగక్రతువును శాస్త్రోక్తంగా జరిపించారు. కార్యక్రమంలో కడవేరు మల్లికార్జున్ కృష్ణవేణి, రెడ్డిపల్లి సైదులు సైదమ్మ, ఇల్లెందుల కృష్ణమూర్తి మణేమ్మ, కొత్త రాంమూర్తి శోభ పాల్గొన్నారు.